## ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఆత్మకూరులో పోలింగ్ కేంద్రాల పరిశీలన



ఆత్మకూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

ఆత్మకూరు, అక్టోబర్ 12: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం ఆయన ఆత్మకూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల, జాతరమైదానం పాఠశాల, వడ్డెగేరి ప్రాథమిక పాఠశాల, పాత మున్సిపల్ కార్యాలయాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, వసతులను ఆరాతీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యాత్మకమైన కేంద్రాలను గుర్తించి పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు ముగిసే వరకు గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. దివ్యాంగులకు ర్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యుత్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు తదితర కనీస సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మూడు రోజుల్లో డబ్బు, మద్యం పట్టుబడిందా అని ఆరాతీశారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసుకొని పగలు, రాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ని యోజ కవర్గ రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్, తాసీల్దార్ రాజు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సీఐ కే.ఎస్. రత్నం, ఎస్సై నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన ఆధార్ సేవలు

- అప్‌డేట్ కోసం విద్యార్థుల అవస్థలు
- ఈకేవైసీ నమోదుకు ఇబ్బందులు పడుతున్న జనం

మక్తల్, అక్టోబర్ 12: మక్తల్ పట్టణంలోని మీసేవా కేంద్రాల్లో ఆధార్ సేవలు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక మీసేవా కేంద్రాలపై ఆరోపణలు రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు వాటిల్లో ఆధార్ సేవలను తాత్కాలికంగా నిలిపి వేశారు. దీంతో ఆధార్‌కార్డు అనుసంధానం కోసం ప్రజలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నెల రోజులుగా పట్టణంలోని నాలుగు మీసేవా కేంద్రాల్లో ఆధార్ సర్వీ సలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఇంత వరకు అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోక పోవడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు పాఠశాలలో, కాలేజీల్లో ఆధార్ అను సంధానం చేయించాలని నిబం ధనలు పెట్టడంతో ఆధార్‌కార్డుల అను సంధానం కోసం నానాతంటాలు పడుతున్నారు. ప్రస్తుతం చిన్న పిల్లల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్పించడానికి, రేషన్ కోసం తప్పని సరిగా ఈకేవైసీ చేయాలని నిబంధన విధించడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ కార్డుకు ఆధార్ అనుసంధానం ఉంటేనే ఈకేవైసీ అప్‌డేట్ అవుతున్నది. దీంతో స్థానిక మీసేవా కేంద్రాల్లో ఆధార్ సేవలను నిలిపి వేయడంతో ఎక్కడ అప్‌డేట్ చేసుకోవాలో అర్థం కాక పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రతి రోజూ రేషన్ కార్డులు పట్టుకుని మీసేవా కేంద్రాలు, తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అధికారులను అడిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అంటున్నారే తప్పా ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులైనా ఎవరూ పట్టించుకోవడం లేదని దీంతో నారాయ ణ పేట, మాగనూర్, ఉట్కూర్ మండల కేంద్రాల్లోని ఆధార్ సెంటర్లకు వెళ్తే అక్కడ గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని, ఒక్కోసారి సర్వర్ సమస్య తలెత్తితే రోజంతా తిండి తిప్ప లు లేక పిల్లా పాపలతో అక్కడే పడిగాపులు పడాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మక్తల్ లోని మీసేవా కేంద్రాల్లో ఆధార్ సేవలను పునరుద్ధరించాలని, లేకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు కోరుతు న్నారు.

### కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై తాసీలార్ సువర్ణరాజ్‌ను వివరణ కోరగా స్థాని కంగా ఉన్న మీసేవా కేంద్రాలపై ఫిర్యాదులు రావడం వల్ల ఆయా సెంటర్లలో ఆధార్ సేవలను తాత్కాలికంగా నిలి పి వేశాం. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఆధార్ సేవలు పునరుద్ధరించే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎవరైనా అత్యవసర సేవల కోసం నారాయణపేట లేదా మాగనూర్, ఉట్కూర్ మండల కేంద్రాల్లోని మీసేవా కేంద్రాలకు వెళ్లి ఆధార్ అప్ డేట్ చేసుకోవచ్చు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.



కర్ని గ్రామ రేషన్ దుకాణంలో ఈకేవైసీ కోసం వచ్చిన విద్యార్థులు

### ఇబ్బందులు పడుతున్నాం



ఆధార్ కార్డుల అప్‌డేట్ కోసం ఇబ్బందులు పడుతు న్నాం. మక్తల్ పట్టణంలోని మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సేవలు నిలిపి వేయడంతో ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడంలేదు. మాగనూర్, ఉట్కూర్ మండల కేంద్రాలకు వెళ్తే అక్కడ సర్వర్ ప్రాబ్లం ఉందంటూ కాలయాపన చేస్తున్నారు. మక్తల్‌లో ఉన్న మీసేవా కేంద్రాల యజమానులు డాక్యూమెంట్లు సక్రమంగా చేయడం లేదు. అధికారులు పట్టించుకోక పోవడంతో జనం ఇబ్బంది పడుతున్నారు.

– కృష్ణయ్య గౌడ్, ఉప సర్పంచ్ కర్ని గ్రామం

### ఆధార్ ఉంటేనే ఈకేవైసీ



రేషన్ కార్డుకు ఆధార్ అనుసంధానం లేకపోవడం తో ఈకేవైసీ రావడం లేదు. ప్రతి రోజు రేషన్ దుకాణాలకు వినియోగదారులు ఈకేవైసీ కోసం వస్తు న్నారు. రేషన్‌కార్డు కు ఆధార్ నెంబర్ అనుసంధానం లేకపోవడంతో ఈకేవైసీ అప్‌డేట్ కావడం లేదు. చిన్న పిల్లల పేర్లు ఉన్నా ఆధార్‌లింక్ లేక రిజెక్టు అవుతున్నాయి. ఈపాస్ మిషన్లలో ఆధార్ అప్‌డేట్ ఆప్షన్ లేకపో వడంతో ఏమీ చేయలేక పోతున్నాం.

– నిజాముద్దీన్ అయూబ్
రేషన్ డీలర్ దాసరిదొడ్డి గ్రామం

# ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ..

- ఆటాపాటలతో అలరించిన విద్యార్థినులు

మక్తల్ టౌన్/మక్తల్ అర్బన్,అక్టోబర్ 12: మున్సి పాలిటీతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తీరొక్క పవ్వులతో బతుకమ్మను చేసి ఆట పాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను మక్తల్ మినీట్యాంక్ బండ్‌లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఊట్కూర్ మండలంలో...

ఊట్కూర్, అక్టోబర్ 12: మండలంలోని పాఠశాలల్లో గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. నిడుగుర్తి యూపీఎస్‌లో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు రంగు రంగుల పూల తో బతుకమ్మలను తయారు చేసి ఆట పాటలు, బొడ్డెమ్మలు వేస్తూ అలరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి చిహ్నమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో...

### మాగనూర్‌లో...

మాగనూర్ అక్టోబర్ 12: మండలంలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఆటా పాటలతో అలరించారు. అనంతరం సమీప చెరువుల్లో బతుకమ్మ లను నిమజ్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కృష్ణలో...

కృష్ణ, అక్టోబర్ 12 : మండలంలోని గుడెబల్లూర్ , ముడుమాల, ఖాన్‌దొడ్డి తదితర గ్రామంలోని పాఠశాలల్లో గురువారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తీరొక్క పూలను అమర్చి పసుపు, కుంకుమలతో గౌరమ్మను చేసి అటా పాటలతో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అమరచింతలో...

అమరచింత, అక్టోబర్ 12: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆత్మకూర్‌లో...

ఆత్మకూరు, అక్టోబర్ 12: మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం విద్యార్థులు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను తయారు చేసి ఆడిపాడుతూ విద్యార్థినులు, ఉపాధ్యాయినులు అహ్లాదంగా గడిపారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయ బృందం విద్యార్థినలు పాల్గొన్నారు.



మక్తల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో



కృష్ణ మండలం గుడెబల్లూరు పాఠశాలలో



అమరచింత పాఠశాలలో ...



ఆత్మకూరు పాఠశాలలో ...

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ఊట్కూర్, అక్టోబర్ 12: శాసన సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండల ప్రజలు అధికారులకు సహకరించాలని ఎంపీడీవో రమేశ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని పులిమామిడి, ఎడవెల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సౌకర్యవంతంగా ర్యాంపుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అన్ని రాజకీయ పార్టీలు నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మీనర్సింహరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై దాడులు

ఆత్మకూరు, అక్టోబర్ 12: మండలంలోని పిన్నెంచెర్ల, జూరాల, గుంటిపల్లి గ్రామాల్లోని బెల్టు షాపులపై గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్థానిక పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. పిన్నెంచెర్లలో ఆళ్లగడ్డ వసంత కిరాణంలో రూ.17,980 విలువ గల మద్యాన్ని, జూరాల గ్రామంలో కావలి రాందాస్ కిరాణంలో రూ. 11,950, గుంటిపల్లి గ్రామంలో ఎద్దుల ఎల్లన్న ఇంట్లో నిల్వ ఉన్న రూ. 7790 విలువగల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. ఎఫ్‌ఎస్టీ ఇన్‌చార్జి విష్ణుతేజ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఆరుగురి బైండోవర్

అమరచింత, అక్టోబర్ 12: మండలంలోని మాస్తీపూర్ గ్రామంలో దాడులు నిర్వహించి 20 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు మండలంలోని వివిధ కుడలల్లో వాహనాల తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఆరుగురు రౌడీషిటర్లను అరెస్టు చేసి అమరచింత తాసీల్దార్ షేక్‌చంద్‌పాషా ముందు బైండోవర్ చేసి రూ. లక్ష పుచికత్తుతో విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియామాళి విధిగా పాటించాలని అవంచనీయ ఘటనల్లో పాల్గొన కుండా వారికి అవగాహన కల్పించామని ఎస్సై తెలిపారు.